# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :139 | ఆదివారం 20 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


## హైదరాబాద్‌లో మజ్లీస్ సభకు స్పాన్సర్ కాంగ్రెస్సే : బండి సంజయ్



ఆరు నెలల్లో జరిగే జీహెచ్‌ఎంసీ కార్పోరేషన్ ఎన్నికల్లో ఎంఐఎంను కూకటివేళ్లతో పీకయడానికే మేం పని చేస్తామని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంఐఎం పార్టీకి వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలు కోరుకుంటున్నారని సంజయ్ చెప్పుకొచ్చారు. హిందూ దేవుళ్ళను అవమానించిన వారితో కాంగ్రెస్, బీఆరెఎస్‌లు ఎలా కుమ్మక్కవుతాయని ఇప్పటికే ప్రజలు ఆయా పార్టీలపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన అన్నారు.

2 లో

## కంచ గచ్చిబౌలి భూముల వివాదం నోటీసులపై స్మితా సబర్వాల్ స్పందన



తెలంగాణలోని కంచ గచ్చిబౌలి భూముల వివాదం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంపై విపక్షాలతో పాటు పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.తాజాగా ఈ వివాదంలో తెలంగాణ సీనియర్‌ఐఏఎస్ అధికారిణి, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. గచ్చిబౌలి భూములపై మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ ఖాతా నుంచి షేర్ చేసిన ఓ ఫోటోను ఆమె రీట్వీట్ చేయడం నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు.

2 లో

## విజయసాయి రెడ్డి చరిత్ర బయటపెడతా: రాజ్ కసిరెడ్డి



మద్యం కుంభకోణం కేసులో కొన్నాళ్లుగా తనపై అసత్య ప్రచారం జరుగుతోందని రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి) అన్నారు. తాను లేనప్పుడు సిట్ అధికారులు ఆఫీసుకు, ఇంటికి వచ్చి నోటీసులు ఇచ్చారన్నారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణలపై త్వరలోనే మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడిస్తానని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ఆడియోను విడుదల చేశారు.

2 లో

# తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు..

- జపాన్ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వానికి కీలక ఒప్పందాలు
- అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలకు టామ్‌కామ్ నూతన ఒప్పందాలు
- 500కు పైగా ఉద్యోగ అవకాశాలు -హెల్త్‌కేర్, ఇంజనీరింగ్, హాస్పిటాలిటీ రంగాల్లో నూతన అవకాశాలు
- నైపుణ్య అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం - యువతకు శిక్షణతో పాటు అవకాశాలు
- మూసీ ప్రక్షాళనలో అడ్డంకులు సృష్టిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్: సీఎం రేవంత్
- డ్రై పోర్ట్ నిర్మాణం - మచిలీపట్నం పోర్టుతో లింక్ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం
- ఐటీ, ఫార్మా రంగాల్లో రాష్ట్రం ఇప్పటికే పురోగతి సాధించింది: సీఎం వ్యాఖ్యలు
- ఎన్ఆర్ఐల సహకారంతో తెలంగాణను ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లే లక్ష్యం
- రాజ్ గ్రూప్, టెర్న్ గ్రూప్‌తో ఒప్పందాలు - జపాన్‌లో తెలంగాణ యువతకు అవకాశాల వెల్లువ



**తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. జపాన్ పర్యటనలో బిజిబిజీగా ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి. అక్కడి తెలుగు కమ్యూనిటీని కలుకున్నారు. తెలంగాణ అభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళికలు వివరించారు. ఎన్ఆర్ఐలు రాష్ట్ర అభివృద్ధిలో భాగం అయ్యేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు.**

సొంత ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఐటీ, ఫార్మా రంగంలో తెలంగాణ సాధించాల్సినంత ప్రగతి ఇప్పటికే సాధించిందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. జపాన్ పర్యటనలో అక్కడి తెలుగు సమాఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐటీ, ఫార్మాతో పాటు.. ఇప్పుడు పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. మచిలీపట్నం పోర్టుతో దీన్ని లింక్ చేసి.. ఆటోమొబైల్ ఇండస్ట్రీని విస్తరించుకుందామన్నారు.

2 లో

## చిన్నారి మాటలకు కంటతడి పెట్టిన మాజీ మంత్రి

### "అమ్మకు గౌరవం తెస్తా" అన్న చిన్నారి సాత్విక భావోద్వేగం



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఓ చిన్నారి భావోద్వేగకథ విని కంటతడి పెట్టారు. "భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి" అనే అవగాహన సదస్సు సందర్భంగా జరిగిన ఈ ఘటన హృద్యతను తాకింది. సిద్దిపేటలోని విద్యార్థుల కోసం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంలో సాత్విక అనే చిన్నారి తన జీవన కథను వినిపించింది. "నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయారు. మా అమ్మే నన్ను చూసుకుంటోంది. నేను ఆమెకు మంచి పేరు తెస్తాను" అని చెప్పిన చిన్నారి వర్షంలా కన్నీళ్లతో తన భావాలను వ్యక్తం చేసింది.

2 లో

## ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం



ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభను "తెలంగాణ ప్రజల ఇంటి పండుగ"గా అభివర్ణించిన కేటీఆర్, ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండాలు ఎగురవేసి, వందలాది సంఖ్యలో ప్రజలు సభకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బీఆర్ఎస్ బహిష్కరించబోతుందని స్పష్టం చేశారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేయనున్నట్లు, దాన్ని ధిక్కరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. "రేవంత్ రెడ్డి పిచ్చి పనులతో ప్రజలు విసుగొందుతున్నారు"

2 లో

## బీఆర్ఎస్ బండారం బట్టబయలు

### ఎమ్మెల్యే రాజాసింగ్



బీఆర్ఎస్ నిజస్వరూపం బయటపడిందని, మజ్లిస్‌కు మద్దతుగా వ్యవహరిస్తోందని బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మండిపడ్డారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్‌కు దూరంగా ఉండడం వెనుక బీఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మకంగా ఎంఐఎంను గెలిపించాలనే ఉద్దేశమే ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

2 లో

## ధాన్యం దిగుబడిలో దేశంలో తెలంగాణ రికార్డు స్థాయికి ఎదుగుదల

### రబీ సీజన్‌లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి

### అంచనా-మంత్రి ఉత్తమ్



తెలంగాణలో ఈ రబీ సీజన్‌లో ధాన్యం దిగుబడి దేశంలోనే రికార్డు స్థాయికి చేరినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 57 లక్షల ఎకరాల్లో సాగు చేసిన ధాన్యం నుండి 127.5 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడిని అంచనా వేసిన ప్రభుత్వం

2 లో

## 'మోదీకి దాసోహమైంది మీరు కాదా?'

### పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచిన బీఆర్ఎస్, బీజేపీతో చీకటి ఒప్పందం: టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై చురకలు అంటించారు. రాష్ట్రాన్ని పదేళ్లుగా దోచిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు అవినీతి కేసుల నుంచి తప్పించుకోవాలనే ఉద్దేశంతో బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు.

2 లో

## నేటిమాట

"బలమైన మనసు ఎప్పటికీ ఓడదు - పరిస్థితులు ఎలా ఉన్నా ముందుకే నడుస్తుంది."



- ఎలినర్ రూజవెల్ట్

## వైకాపా హయాంలో 'పుర' నిధులు దారిమళ్లించారు: మంత్రి నిమ్మల

వైకాపా హయాంలో పురపాలక నిధులు దారిమళ్లించారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. తాము బడ్జెట్‌లో పట్టణాలకు రూ.13,862 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో పలు అభివృద్ధి పనులకు శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. ఆర్థిక స్థితి బాగాలేకున్నా అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి పాలనాదక్షతను ఆర్థిక సంఘం ప్రతినిధులూ ప్రశంసించారు" అని మంత్రి నిమ్మల తెలిపారు.



2 లో

## కూటమిదే విశాఖ మేయర్ పీఠం.. నెగ్గిన అవిశ్వాస తీర్మానం



జీవీఎంసీని కూటమి గెలుచుకుంది. విశాఖ మేయర్ హరివెంకటకుమారిపై అవిశ్వాస తీర్మానం నెగ్గింది. కౌన్సిల్‌లో మొత్తం 97 మంది సభ్యులు ఉండగా.. అవిశ్వాస తీర్మానం సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు అటెండ్ అయ్యారు. కోరం ఉండటంతో జిల్లా కలెక్టర్ కౌన్సిల్ మీటింగ్ ప్రారంభించారు. తీర్మానానికి అనుకూలంగా 74 మంది ఓటువేశారు. మేయర్ పదవి నుంచి హరి వెంకట కుమారి దిగిపోవాల్సి వచ్చింది. కౌన్సిల్ మీటింగ్‌ను వైసీపీ కార్పొరేటర్లు బహిష్కరించి ఓటింగ్‌కు హాజరుకాలేదు.

2 లో

## తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు..

తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. జపాన్ పర్యటనలో బిజిబిజీగా ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి. అక్కడి తెలుగు కమ్యూనిటీని కలుకున్నారు. తెలంగాణ అభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళికలు వివరించారు. ఎన్ఆర్ఐలు రాష్ట్ర అభివృద్ధిలో భాగం అయ్యేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. సొంత ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఐటీ, ఫార్మా రంగంలో తెలంగాణ సాధించాల్సినంత ప్రగతి ఇప్పటికే సాధించిందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. జపాన్ పర్యటనలో అక్కడి తెలుగు సమాఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐటీ, ఫార్మాతో పాటు.. ఇప్పుడు పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. మచిలీపట్నం పోర్టుతో దీన్ని లింక్ చేసి.. ఆటోమొబైల్ ఇండస్ట్రీని విస్తరించుకుందామన్నారు. టోక్యో రివర్‌ఫ్రంట్‌ను పరిశీలించామన్న సీఎం రేవంత్.. మూసీ నది ప్రక్షాళన చేద్దామంటే.. బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుపడుతుందన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగురోడ్డు, రేడియల్ రోడ్ల ప్రాజెక్టులు తెలంగాణ పురోగతికి కీలకమన్నారు. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలని ఆకాంక్షించారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఎన్ఆర్ఐలు తోడ్పాటు అందిస్తే.. ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. సొంత ప్రాంత అభివృద్ధిలో భాగం కావాలని పిలుపు నిచ్చారు సీఎం రేవంత్. టెర్న్ (టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్), రాజ్ గ్రూప్ తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు చేసుకుంది. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది. తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులను జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ నియామకాలు చేపడుతుంది.రాజ్ గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో గతంలో టామ్ కామ్ తో కలిసి పని చేసింది. కొత్త ఒప్పందంతో హెల్త్ కేర్ రంగంలో పాటు ఇతర రంగాల్లోనే సహకారం విస్తరించనుంది. శనివారం ఈ రెండు జపనీస్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది రేవంత్ సర్కార్. దీంతో రాబోయే ఒకటి నుండి రెండు సంవత్సరాలలో సుమారు 500 ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. హెల్త్ కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజనీరింగ్ రంగంలో (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) 100 ఉద్యోగాలు, హాస్పిటాలిటీ రంగంలో 100 ఉద్యోగాలు, నిర్మాణ రంగంలో (సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామాగ్రి నిర్వహణ) 100 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. యువతకు నైపుణ్యాల శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలకు ఈ ఒప్పందాలు అద్దం పట్టాయి. టోక్యో కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే టెర్న్ గ్రూప్, జపాన్‌లో సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్ మరియు స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్ (%యాఔ%) నియామకాల్లో ప్రసిద్ధి చెందిన సంస్థ. అలాగే, రాజ్ గ్రూప్, జపాన్‌లోని ప్రముఖ నర్సింగ్ కేర్ సంస్థ సుకూయి కార్పొరేషన్‌తో కలిసి, సంరక్షకుల (కేర్ టేకర్స్) శిక్షణ , నియామకాలలో టామ్ కామ్ తో ఇప్పటికే సహకరిస్తోంది. తాజా ఒప్పందంతో ఈ భాగస్వామ్యం ఆరోగ్యేతర రంగాలకు కూడా విస్తరించనుంది.

## చిన్నారి మాటలకు కంటతడి పెట్టిన మాజీ మంత్రి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఓ చిన్నారి భావోద్వేగకథ విని కంటతడి పెట్టారు. "భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి" అనే అవగాహన సదస్సు సందర్భంగా జరిగిన ఈ ఘటన హృద్యతను తాకింది.

సిద్దిపేటలోని విద్యార్థుల కోసం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంలో సాత్విక అనే చిన్నారి తన జీవన కథను వినిపించింది. "నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయారు. మా అమ్మే నన్ను చూసుకుంటోంది. నేను ఆమెకు మంచి పేరు తెస్తాను" అని చెప్పిన చిన్నారి వర్షంలా కన్నీళ్లతో తన భావాలను వ్యక్తం చేసింది.

ఈ మాటలు విన్న హరీశ్‌రావు కూడా భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. "ఏడవద్దురా.. నువ్వు బాగా చదువుకోవాలి" అంటూ ప్రోత్సహించారు.

"అమ్మ కంటే గొప్పది లేదు.. ఫోన్లను దూరంగా పెట్టండి" %–% హరీశ్‌రావు

ఆ తర్వాత తన ప్రసంగంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, "అమ్మానాన్నల విలువను గుర్తించాలి. పిల్లలు ఇలా మాట్లాడటం మనందరికీ గుణపాఠం. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను, గురువులను ప్రేమించాలి. అమ్మ కంటే మక్కువగా మనకు బాగుంటే అనుకునే వాళ్లు ఈ లోకంలో లేరు. ఫోన్లు చూస్తూ సమయాన్ని వృథా చేయొద్దు. అమ్మ మాట వినండి, గౌరవించండి. ఈరోజు నుంచే మీలో మార్పు రావాలని ఆశిస్తున్నా" అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారి సాత్విక మాటలు పలువురికి చలించివేసిన సందర్భంగా ఈ సదస్సు గుర్తుండిపోయేలా మారింది.

## కంచ గచ్చిబౌలి భూముల వివాదం నోటీసులపై స్మితా సబర్వాల్ స్పందన

తెలంగాణలోని కంచ గచ్చిబౌలి భూముల వివాదం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంపై విపక్షాలతో పాటు పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

తాజాగా ఈ వివాదంలో తెలంగాణ సీనియర్ ఐఏఎస్ అధికారిణి, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. గచ్చిబౌలి భూములపై మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ ఖాతా నుంచి షేర్ చేసిన ఓ ఫోటోను ఆమె రీట్వీట్ చేయడం నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు.

పోస్ట్‌లో మష్రూమ్ రాక్ ఎదురుగా భారీ బుల్డోజర్లు కనిపించగా, వాటి ఎదురుగా జింకలు, నెమళ్లను చూపిస్తూ "సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ" అంటూ క్యాప్షన్ పెట్టారు. ఈ ఫోటో ఫేక్ అని గుర్తించిన పోలీసులు, స్మితా రీట్వీట్ చేసినందుకుగాను బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద నోటీసులు జారీ చేశారు.

ఈ అంశంపై తాజాగా స్పందించిన స్మితా సబర్వాల్, "చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా గచ్చిబౌలి పోలీసులకు పూర్తిగా సహకరించాను. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చాను" అని వెల్లడించారు.

అలాగే, "నాకు నోటీసులు ఇచ్చిన పోస్టును నేనేగాక 2 వేల మంది షేర్ చేశారు. వారందరిపైనా ఇలాంటి చర్యలు తీసుకుంటారా? చట్టం అందరికీ సమానమా? లేక ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా?" అంటూ ఆమె ప్రశ్నించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందిస్తూ తన వివరణను వెల్లడించారు.

ఈ వ్యవహారంపై పోలీసులు ఇప్పటికే మరికొంత మందికి నోటీసులు జారీ చేసి విచారణ కొనసాగిస్తున్నారు. మొత్తం ఘటన రాష్ట్రంలో రాజకీయ సంచలనంగా మారింది.

## విజయసాయి రెడ్డి చరిత్ర బయటపెడతా: రాజ్ కసిరెడ్డి

మద్యం కుంభకోణం కేసులో కొన్నాళ్లుగా తనపై అసత్య ప్రచారం జరుగుతోందని రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి) అన్నారు. తాను లేనప్పుడు సిట్ అధికారులు ఆఫీసుకు, ఇంటికి వచ్చి నోటీసులు ఇచ్చారన్నారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణలపై త్వరలోనే మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడిస్తానని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ఆడియోను విడుదల చేశారు.

"మద్యం స్కామ్‌లో సిట్ రెండుసార్లు నోటీసులు ఇచ్చింది. దీనిపై న్యాయస్థానానికి వెళ్లాను. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. న్యాయరక్షణ కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాను. సుప్రీంకోర్టు ఉత్తర్వుల కోసం నిరీక్షిస్తున్నాను. మద్యం కుంభకోణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు. నా న్యాయపోరాటం పూర్తయిన తర్వాత మీడియాను పిలిపించి.. ఆయన చరిత్ర బయటపెడతా" అని రాజ్ కసిరెడ్డి ఆడియోలో పేర్కొన్నారు.

## 'మోదీకి దాసోహమైంది మీరు కాదా?' టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై చురకలు అంటించారు. రాష్ట్రాన్ని పదేళ్లుగా దోచిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు అవినీతి కేసుల నుంచి తప్పించుకోవాలనే ఉద్దేశంతో బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు.

"బీజేపీకి బానిసగా మారిన బీఆర్ఎస్"

"కేంద్రంలో ఉన్న బీజేపీతో స్నేహం పెట్టుకొని మోదీకి దాసోహం అయినది కేటీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్" అని మహేష్ గౌడ్ విమర్శించారు. "మీ బలహీనతలను అడ్డుపెట్టుకొని బీజేపీ రాష్ట్రానికి రావాల్సిన నిధులను గుంజేసింది. కానీ మీరు కేంద్రాన్ని ప్రశ్నించకుండా మౌనంగా ఉండిపోయారు" అన్నారు.

"మోదీని ప్రశ్నించని మీరు, కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారు?"

పదేళ్లుగా బీజేపీ ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు బీఆర్ఎస్ మద్దతిచ్చిందని, మోదీ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలపై ప్రశ్నించని మీరు ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎండగట్టడం హాస్యాస్పదమని చెప్పారు.

"లిక్కర్ స్కాంలో కవితను రక్షించేందుకే మోదీకి మద్దతు?"

కవిత లిక్కర్ స్కాంలో చిక్కుకుందన్న విషయం తెలిసినా, ఆమెను కాపాడేందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరించిందని మహేష్ గౌడ్ ఆరోపించారు. కేటీఆర్ బీజేపీకి రాజకీయంగా బలంగా నిలవడానికి ప్రయత్నిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు తాపత్రయపడుతున్నారని విమర్శించారు.

"బీజేపీకి తోడు, ప్రజలకు అన్యాయం చేస్తున్న బీఆర్ఎస్"

బీజేపీకి సంఖ్యా బలం లేకపోయినా, బీఆర్ఎస్ అండతో రాష్ట్ర రాజకీయాల్లో అడుగులు వేస్తున్నదని, ఇది ప్రజల పట్ల ఘోరంగా అన్యాయం చేయడమేనని గౌడ్ అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించాల్సిన బాధ్యతను విస్మరించి, స్వలాభం కోసం బీజేపీకి జై కొడుతున్న బీఆర్ఎస్‌ను ప్రజలు గుర్తించి తిరస్కరించాలని పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో మజ్లీస్ సభకు స్పాన్సర్ కాంగ్రెస్సే : బండి సంజయ్

ఆరు నెలల్లో జరిగే జీహెచ్ఎంసీ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎంఐఎంను కూకటివేళ్లతో పీకయడానికే మేం పని చేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంఐఎం పార్టీకి వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలు కోరుకుంటున్నారని సంజయ్ చెప్పుకొచ్చారు. హిందూ దేవుళ్ళను అవమానించిన వారితో కాంగ్రెస్, బీఆరెఎస్‌లు ఎలా కుమ్మక్కవుతాయని ఇప్పటికే ప్రజలు ఆయా పార్టీలపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఒత్తిడి మరింత పెరుగుతుందని, ఆరు నెలల తర్వాత జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలకు ఇదే గుర్తుకు వస్తుందని బండి సంజయ్ చెప్పారు.

దారుస్సలాంలో నిర్వహిస్తున్న సభ.. కాంగ్రెస్ స్పాన్సర్ సభని సంజయ్ ఆరోపించారు. 77వేల ఎకరాల స్థలం ఉంది .. దాని ద్వారా వస్తున్న ఆదాయంతో ఏ పేద ముస్లింకయినా లబ్ధి జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో వక్ఫ్ ఆస్తులు ఎన్ని , ఆదాయం ఎంత , ఎంతమందికి లబ్ధి జరిగిందో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా మజ్లిస్ పార్టీ హైదరాబాద్?లో నిర్వహించబోయే బహిరంగ సభకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్థిక సహకారం అందిస్తోందని సంజయ్ ఆరోపించారు.

భాగ్యనగరంలో సభలు, సమావేశాలు, ఆందోళనల పేరుతో హైదరాబాద్‌లో అల్లర్లకు కాంగ్రెస్ పెద్దలు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే జరిగితే హైదరాబాద్?లో బెంగాల్ తరహా పరిస్థితులు ఉత్పన్నమవుతాయన్నారు. వెంటనే కట్టడి చేయాల్సిన అవసరం ఉందని, లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కారే బాధ్యత వహించాలని బండి సంజయ్ హెచ్చరించారు.

## ధాన్యం దిగుబడిలో దేశంలో తెలంగాణ రికార్డు స్థాయికి ఎదుగుదల

మొదటి పేజీ తరువాయి

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్ష

శనివారం పౌర సరఫరాల శాఖా కేంద్ర కార్యాలయం నుండి మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహన్, జాయింట్ కమిషనర్ ప్రియాంకా ఏలే, డైరెక్టర్ ప్రసాద్, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. ఆదిలాబాద్ నుంచి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఈ సమీక్షలో పాల్గొన్నారు.

సీజన్ల వారీగా ఉత్పత్తి వివరాలు

ఖరీఫ్ సీజన్‌లో 66.7 లక్షల ఎకరాల్లో 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉండగా, రబీ సీజన్‌లో 57 లక్షల ఎకరాల్లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడిని అంచనా వేస్తున్నారు. మొత్తం రెండు సీజన్లలో కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి రాష్ట్ర రికార్డు గానే కాక దేశస్థాయిలోనూ అరుదైన విజయం అని మంత్రి తెలిపారు.

అధిక ధాన్యం, వేగవంతమైన కొనుగోళ్లు

ఏప్రిల్ రెండో వారం నాటికి 8.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరగా,?? 5.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే ప్రభుత్వం కొనుగోలు చేసింది. వీటిలో 3.79 లక్షల టన్నులు సన్నరకాలు కాగా, 1.98 లక్షల టన్నులు దొడ్డు రకాలుగా పేర్కొన్నారు. సన్నాలను పండించిన రైతులకు ?500 బోనస్ ను వారి ఖాతాలో జమ చేస్తామని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల విస్తరణ : రాష్ట్ర వ్యాప్తంగా 8,329 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా, ఇప్పటికే 7,337 కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అవసరమైన యంత్రాలు, గన్ని బ్యాగులు, మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చామని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం 9.23 కోట్ల గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయి.

గోదాముల ఏర్పాట్లు : 66.65 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గల గోదాములు అందుబాటులో ఉండగా, అదనంగా మార్కెట్ కమిటీ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, ప్రైవేట్ గోదాములలో నిల్వ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

అక్రమ రవాణా నియంత్రణపై చర్యలు : తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే బోనస్ ప్రయోజనం సరిహద్దు రాష్ట్రాలకు మళ్లకుండా చెక్ పోస్టుల వద్ద కఠిన నిఘా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సన్న రకాల ధాన్యాన్ని గుర్తించేందుకు అధికారులు అవసరమైన శిక్షణ పొందారని వివరించారు.

ధాన్యం ఎగుమతుల్లో పురోగతి : ఫిలిప్పీన్స్‌తో ఒప్పందం మేరకు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం ఎగుమతి చేయాలని నిర్ణయించగా, ఇప్పటికే 12,500 టన్నులు మొదటి దశలో పంపగా, రెండో దశకు రంగం సిద్ధమైంది.

నిరాకరించాల్సిన అపప్రచారాలు : సన్న బియ్యం పంపిణీలో 25% నూకలు ఉండటం భారత ఆహార సంస్థ నిబంధనల ప్రకారమేనని, దీనిపై విపక్షాల ఆరోపణల్ని ప్రజలు నమ్మవద్దని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

మొత్తం మీద రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపై వేగంగా, సమర్థవంతంగా వ్యవహరిస్తోంది. రైతులు ఏ విషయంలోనూ ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు.

## వైకాపా హయాంలో 'పుర' నిధులు దారిమళ్లించారు: మంత్రి నిమ్మల

వైకాపా హయాంలో పురపాలక నిధులు దారిమళ్లించారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. తాము బడ్జెట్‌లో పట్టణాలకు రూ.13,862 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో పలు అభివృద్ధి పనులకు శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. ఆర్థిక స్థితి బాగాలేకున్నా అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి పాలనాదక్షతను ఆర్థిక సంఘం ప్రతినిధులూ ప్రశంసించారు" అని మంత్రి నిమ్మల తెలిపారు.

## బీఆర్ఎస్ బండారం బట్టబయలు: ఎమ్మెల్యే రాజాసింగ్ ఎంఐఎంను గెలిపించేందుకే బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరం: బీజేపీ నేత ఆరోపణ

:

బీఆర్ఎస్ నిజస్వరూపం బయటపడిందని, మజ్లిస్‌కు మద్దతుగా వ్యవహరిస్తోందని బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మండిపడ్డారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్‌కు దూరంగా ఉండడం వెనుక బీఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మకంగా ఎంఐఎంను గెలిపించాలనే ఉద్దేశమే ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

"బీఆర్ఎస్–కాంగ్రెస్–ఎంఐఎం కుట్ర"

బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం జరిగిందని ఆరోపించిన రాజాసింగ్, "ఈ మూడూ పార్టీలు భాగ్యనగర్‌ను మజ్లిస్ చేతుల్లోకి అప్పగించాలనే కుట్ర చేస్తున్నారు" అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు ప్రమాదంలో పడిపోతోందని, మజ్లిస్‌ను గెలిపిస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదమే అని పేర్కొన్నారు.

"ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించడమే ఇది"

ఓటింగ్ ప్రక్రియకు దూరంగా ఉండడం అనేది ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు అంతరాత్మ సూచించే విధంగా ఓటేయాలని పిలుపునిచ్చారు.

కేటీఆర్ విప్ జారీపై విమర్శలు

ఇక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు దూరంగా ఉండాలని ఆదేశించిన విషయం తెలిసిందే. విప్ ధిక్కరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాజాసింగ్ మాత్రం ఈ నిర్ణయాన్ని ప్రజాస్వామ్య వ్యతిరేకంగా అభివర్ణిస్తూ, "బీఆర్ఎస్‌ను భాగ్యనగర్‌లో పాతరేస్తాం" అంటూ హెచ్చరికలు జారీ చేశారు.

"ప్రజల తీర్పే నిజమైన తీర్పు. మజ్లిస్‌ను గెలిపించే వారు తమ భవిష్యత్తు గురించి ముందుగా ఆలోచించాలి" అని ఆయన చెప్పారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం:

తెలంగాణలో రాజకీయ వేడి పెరిగింది. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు (కేటీఆర్) ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభను "తెలంగాణ ప్రజల ఇంటి పండుగ"గా అభివర్ణించిన కేటీఆర్, ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండాలు ఎగురవేసి, వందలాది సంఖ్యలో ప్రజలు సభకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బీఆర్ఎస్ బహిష్కరించబోతుందని స్పష్టం చేశారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేయనున్నట్లు, దాన్ని ధిక్కరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

"రేవంత్ రెడ్డి పిచ్చి పనులతో ప్రజలు విసుగొందుతున్నారు"

కేటీఆర్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు నచ్చడం లేదని వ్యాఖ్యానించారు. "హైడ్రా" పేరుతో అమలు చేస్తున్న చర్యల వల్ల రియల్ ఎస్టేట్ పతనమైందని, లక్ష మందికి పైగా ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ధనవంతుల ఇళ్లను ముట్టుకోకుండా, పేదల ఇండ్లను కూల్చేశారని విమర్శించారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా కూడా "హైడ్రా" తీరును మార్చుకోలేదని అన్నారు.

మూసీ, గ్యారంటీలు, ఉద్యోగాలు %–% రేవంత్‌కు సమాధానాల్లేవు: కేటీఆర్ ఆరోపణ

మూసీ ప్రాజెక్టుపై సీఎం చెప్పిన లక్షన్నర కోట్ల రూపాయల ఖర్చు విమర్శల పాలైంది. "మూసీతో మురిసే రైతులు ఎవరూ? ఉద్యోగాలు ఎన్ని?" అనే ప్రశ్నలకు రేవంత్ దగ్గర సమాధానం లేదని కేటీఆర్ విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో ఎస్టీపీలు నిర్మించి మూసీ నదిలో వ్యర్థాల ప్రవాహాన్ని తగ్గించామని గుర్తు చేశారు. ఇప్పుడు మూసీ కోసం ఇండ్లు కోల్పోయిన పేదలు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తుంటే, వారిపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ విజయాలను కేటీఆర్ గుర్తుచేసిన సందర్భం

బీఆర్ఎస్ గతంలో సాధించిన విజయాలను గుర్తు చేసిన కేటీఆర్, 2017 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150 కార్పొరేటర్ స్థానాల్లో 99 గెలవడం, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేయడం, 2023లోనూ ఓఆర్ఆర్ లోపల బీఆర్ఎస్ జెండా ఎగరడం ముఖ్యమైన ఘట్టాలుగా అభివర్ణించారు.

ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## కూటమిదే విశాఖ మేయర్ పీఠం.. నెగ్గిన అవిశ్వాస తీర్మానం

జీవీఎంసీని కూటమి గెలుచుకుంది. విశాఖ మేయర్ హరివెంకటకుమారిపై అవిశ్వాస తీర్మానం నెగ్గింది. కౌన్సిల్‌లో మొత్తం 97 మంది సభ్యులు ఉండగా.. అవిశ్వాస తీర్మానం సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు అటెండ్ అయ్యారు. కోరం ఉండటంతో జిల్లా కలెక్టర్ కౌన్సిల్ మీటింగ్ ప్రారంభించారు. తీర్మానానికి అనుకూలంగా 74 మంది ఓటువేశారు. మేయర్ పదవి నుంచి హరి వెంకట కుమారి దిగిపోవాల్సి వచ్చింది. కౌన్సిల్ మీటింగ్‌ను వైసీపీ కార్పొరేటర్లు బహిష్కరించి ఓటింగ్‌కు హాజరుకాలేదు. త్వరలోనే కొత్త మేయర్‌ను ఎంపిక చేస్తామని కూటమి నేతలు తెలిపారు.

మేయర్ పీఠంపై హైటెన్షన్

వారాల తరబడి ఉత్కంఠను రేపింది విశాక మేయర్ పీఠం. వైసీపీ, కూటమి నేతలు నువ్వా నేనా అన్నట్టు తలపడ్డాయి. క్యాంపులతో కాక రేపాయి. తమ సభ్యులను విదేశాలకు తరలించాయి. సంఖ్యాబలం బొటాబొటిగా ఉండటంతో ఎప్పుడు ఎవరు గోడ దూకుతారో అనే టెన్షన్ అన్నిపార్టీల్లో ఉండింది. తీరా అవిశ్వాస తీర్మానం సమాయానికి కూటమి పైచేయి సాధించింది. 74 మంది సభ్యుల ఓటింగ్‌తో.. మేయర్ సీటు నుంచి వైసీపీని పీకిపడేసింది. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ బహిష్కరించింది. అయితే ముందున్న 74 మెజార్టీలో ఆఖరి నిమిషంలో ఒకరు జారుకోవడంతో కూటమి నేతల్లో ఆందోళన చోటు చేసుకుంది. కానీ ఆఖరి నిమిషంలో మాజీ మంత్రి కూతురు ప్రియాంక చేరికతో విజయం సొంతమైంది. 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియల్ సభ్యుల ఓటింగ్‌తో కూటమి విజయం సాధించింది. ఇక కూటమి నుంచి మేయర్ అభ్యర్థి రేసులో పిలా శ్రీనివాస్ ఉన్నారు.

వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై కూటమి నెగ్గడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంబరాలు చేసుకున్నాయి. జీవీఎంసీ కార్యాలయం వద్ద కూటమి నేతలు సంబరాల్లో మునిగితేలారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి వేడుకలు చేసుకున్నారు. న్యాయం, ధర్మం గెలిచిందన్నారు సీఎం రమేశ్. వైసీపీ అరాచక పాలనకు కార్పొరేటర్లు చరమగీతం పాడారని గంటా శ్రీనివాసరావు చెప్పారు. వైసీపీ అరాచక పాలనకు జీవీఎంసీ సభ్యులు చరమగీతం పాడారన్నారు కూటమి నేతలు. పేర్కొన్నారు. త్వరలోనే మంచి మేయర్‌ను ఎంపిక చేస్తామని గంటా తెలిపారు. అవిశ్వాసానికి అనుకూలంగా 74 మంది ఓటు వేయడం శుభ పరిణామమని అన్నారు.

విదేశాల్లో క్యాంపులు.. అయినా..

ఇన్నాళ్లు మలేషియాలో ఉన్న కూటమి కార్పొరేటర్లు తీర్మానానికి ముందే విశాఖకు చేరుకున్నారు. వైసీపీ కార్పొరేటర్లు మాత్రం కేరళ, శ్రీలంకలోనే ఉండిపోయారు. అవిశ్వాస తీర్మానం నెగ్గేందుకు 74 మంది సభ్యుల మద్దతు అవసరం. వైసీపీకి 30 మంది కార్పొరేటర్ల మద్దతు మాత్రమే ఉంది. వైసీపీ నుంచి మరో ఇద్దరిని తీసుకొచ్చేందుకు కూటమి ప్రయత్నించింది.

అర్ధరాత్రి హైడ్రామా : విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు ముందు పొలిటికల్ హీట్ పెరిగింది. తమ కార్పొరేటర్లను టీడీపీ నేతలు బెదిరించారంటూ.. వైసీపీ ఓ వీడియో రిలీజ్ చేసింది. కేరళలో తమ కార్పొరేటర్లు ఉన్న రిసార్ట్‌కు అర్ధరాత్రి టీడీపీ నేతలు వచ్చారంటూ.. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వీడియో రిలీజ్ చేశారు. వైసీపీ విడుదల చేసిన వీడియోలో ఏపీ మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్, VRDA ఛైర్మన్ కనిపించారు. ఎంత ప్రయత్నం చేసినా విశాఖ మేయర్ పీఠాన్ని కాపాడుకోలేక పోయింది వైసీపీ. ఓటమితో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కన్నీరు పెట్టినట్టు తెలుస్తోంది.

## ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు విఘాతం కలిగిస్తున్న

# బీజేపీ విధానాలను వ్యతిరేకించండి

### -సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు




మోత్కూర్ 19ఏప్రిల్( క్రాంతి న్యూస్): ప్రజాస్వామ్య,రాజ్యాంగ విలువలకు విఘాతం కలిగిస్తూ, మతాలమధ్య చిచ్చుపెట్టి, దేశంలో అలజడులకు కారణం అవుతున్న బీజేపీ విధానాలను లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. మోత్కూర్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున జరిగిన సిపిఎం పార్టీ మోత్కూర్ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.....దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న పేదరికం, పెరిగిన ధరలు, ఆర్థిక ఇబ్బందులు నిరుద్యోగం వంటి సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్లించెందుకే, సంస్కరణల ముసుగులో లౌకికవాదం సమానత్వంపై దాడిచేస్తూ, మతపరమైన ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని , అన్ని మత సంస్థలకు సమానంత్వం, సమన్యాయాన్ని నిర్ధారించటం ద్వారానే భారతదేశ లౌకిక విలువలను నిలబెట్ట గలదని అన్నారు. దేశంలో ఏ మతమైన తమ అత్యాత్మిక వ్యవహారాలను తాము సొంతంగా నిర్వహించుకునే హక్కును రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ద్వారా ఇచ్చిందని, బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణతో ముస్లింల మనోభావాలను దెబ్బ తీయడమే కాక, ఒక మత వ్యవహారాలలో ఇతర మతస్థులు కల్పించుకోవడం అనేది భారత రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని, అన్నారు. దేశ లౌకిక ప్రజాస్వామ్య, రాజ్యాంగ పునాధుల పరిరక్షణకు, దేశ ప్రజలు కేంద్ర బీజేపీ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, వెంది యాదగిరి, సైదులు, విజయంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల వెలుస్తున్న అక్రమ వెంచర్లు

## అక్రమ వెంచర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం



మోత్కూర్ 19ఏప్రిల్( క్రాంతి న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలోని సర్వే నం.457, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన ఏర్పాటవుతున్న అక్రమ వెంచర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక భూ యజమానులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక భూ యజమానులు మాట్లాడుతూ, స్మైల్ వెంచర్ నిబంధనలకు విరుద్ధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గత సంవత్సరం ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్‌కి, జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయగా, అధికారులు స్పందించి, వెంచర్‌ను బ్లాక్‌లిస్టులో చేర్చి పనులను నిలిపివేశారని పేర్కొన్నారు. అయినప్పటికీ ఇప్పుడు మళ్లీ నిర్మాణ పనులు చురుకుగా జరుగుతున్నాయని అన్నారు. ఈ వెంచర్ కారణంగా వర్షం నీరు చెరువులోకి వెళ్లకుండా అడ్డుగా నిర్మించారని. అలాగే, సమీప నివాస గృహ యజమానులు కూడా భారీ ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వర్షపు నీరు చెరువులోకి వెళ్లేందుకు సరైన ఏర్పాట్లు లేకపోవడం వల్లే ఈ సమస్యలు తలెత్తినట్టు వారు వివరించారు. ఈ అక్రమ వెంచర్‌ను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బయని రాజు, పోచం సోమయ్య, ఎస్.డి. జలాల్, నిలిగొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్...

పరకాల,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): పరకాల పట్టణంలో శనివారం ఉదయం 8:00 గంటలకు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి క్రిస్టియన్ సోదరులు నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఆర్టీసీ డిపో వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ బ్రదర్స్ పాల్గొని ప్రసంగిచారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ పాస్టర్లు మరియు క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గంట కళావతి.



పరకాల,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): పరకాల పట్టణంలోని 13 వార్డులో మృతి చెందిన బాలాజీ నర్సింహారాములు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి. వారితోపాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణంలో క్రైస్తవుల

# రన్ ఫర్ జీసస్ ర్యాలీ

పరకాల,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):ఈ రోజు పరకాల పట్టణంలో పరకాల పాస్టర్స్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ఎల్ఐసి ఆఫీస్ నుండి బస్సు డిపో వరకు ర్యాలీ చేయడం జరిగింది. రన్ ఫర్ జీసస్ అనగా యేసుక్రీస్తు పునర్ధానం అనగా తిరిగి లేచిన దినముగా ప్రకటించుట గూర్చి ర్యాలీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ మిషనరీ ఇంచార్జ్ రేవ,, ప్రత్యూస్ బాబు,పరకాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్, SL దేవదాస్, సెక్రెటరీ బోట్ల శ్యామ్ పాల్, ట్రెసర్ కే కొటేషశ్వర్, వైస్ ప్రెసిడెంట్ G శ్రీకాంత్ జాయింట్ సెక్రటరీ A, ఎలీషా, ఏలీయా పాస్టర్ మోసెస్ పాస్టర్ రాజు పాస్టర్ మొగిలి పాస్టర్ సంజీవ పాస్టర్ సాల్మన్ పాస్టర్ కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సి విభాగం అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ సంపత్, పసుల అన్న స్వామి, బొచ్చు జెమిని, దొమ్మటి బాబురావు, బొచ్చు సంపత్ దుప్పటి రాజేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, వివిధ సంఘాల సభ్యులు మడికొండ జేమ్స్, ఒంటేరు ప్రవళిక, ఒంటేరు మనోహర్ మడికొండ జనార్ధన్ ఒంటేరు ప్రమోద్, ఒంటేరు అమర్నాథ్, బొచ్చు అనిల్, బొచ్చు భద్రయ్య, శాంతి కుమార్, ఆంటోని, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.






## చలో వరంగల్ సభను

# విజయవంతం చేయండి

పరకాల,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో ఈ రోజు ఉదయం లిపరకాల మాజీ ఎమ్మెల్యే శ్రీ చల్లా ధర్మారెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీన జరగబోయే భారత రాష్ట్ర సమితి 25వ రజతోత్సవ సభ చలో వరంగల్ వాల్ పోస్టర్లు అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ముఫీనా ఫాతిమా హమీద్, బిఆర్ఎస్ పార్టీ 1 వార్డు అధ్యక్షులు ఒంటేరు శరత్ బాబు, బొచ్చు సదానందం, తదితరులు పాల్గొన్నారు.



# పరామర్శ...

పరకాల,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): పరకాల మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డులో నిన్నటి రోజున బాలాజీ నర్సింహారాములు గారు అకాల మరణం చెందగా ఈరోజు ఉదయం బాలాజీ నర్సింహా రాములు గారి పార్థివదేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ బ్రదర్స్, పాల్గొన్న బొచ్చు భాస్కర్, కోటి, ప్రభు తదితరులు



# నస్పూర్ మండల్ కొల్ బేల్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో



క్రాంతిన్యూస్ / స్థానిక మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలంలో శనివారం రోజు ఉదయకాలం గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పండుగ సందర్భంగా నస్పూర్ మండల్ కొల్ బేల్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నస్పూర్ మండల్ అన్ని సంఘల దైవజనులు సువార్తికులు మరియు పరిచారకులు విశ్వాసులు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సువార్త శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగినది క్రీస్తు యొక్క మరణ పునరుద్ధాన విలువలను సమాజానికి తెలియజేస్తూ క్రీస్తు మానవుని ప్రేమించి తన ప్రాణాన్ని పెట్టింది మానవుని ఎడల దేవుని కున్నటువంటి ప్రణాళిక వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు

ఈ ర్యాలీలో హాజరైన నస్పూర్ మండల్ అసోసియేషన్ పెద్దలు ఫౌండర్స్: మేరుగు రత్న కుమార్ .ఉబ్బని ఇమ్మనియేల్ .ప్రెసిడెంట్: క్యాతం అశోక్ పాల్ . సెక్రటరీ: అల్లూరి సామ్యూల్ .KM మోసెస్.. ప్రేమ్ కుమార్ .ఫాదర్ లూక్ జాన్.గ్లోరియస్ దానియేలు .కమలాకర్ .ప్రభాకర్ . జాషువా.. సందిప్. మరియు పరిచారకులు సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీస్ మంచిర్యాల జిల్లా సెక్రటరీ గాడ్సన్ దైవజనులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని సిసిసీ హెచ్ పి పెట్రోల్ బంక్ దగ్గర ముగించారు యేసుక్రీస్తు మానవాలి పాపముల కొరకు ప్రాణ త్యాగం చేసి మూడవ రోజున తిరిగి లేచి సజీవుడైన దేవుడు అందరూ క్రీస్తు మార్గములో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన (రక్షక బటులు)సిసిసి నస్పూర్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# పోషణ లోపం లేని సమాజాన్ని నిర్మిద్దాం-

## 7 వ రాష్ట్రీయ పోషణ పక్షం

పరకాల,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): కే స్వాతి సిడిపిఓ అధ్యక్షతన శనివారం రోజున హనుమకొండ జిల్లా పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నడికుడ మండలంలోని నర్సక్క పల్లి గ్రామంలో జాతీయ పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి జెట్టి జయంతి గారు హాజరై మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ముఖ్యంగా నిర్వహించే. కార్యక్రమాలు మొదటిది ఆరోగ్య లక్ష్మి రెండవది ప్రీస్కూల్ మూడోది లోపోషణతో బాధ పడే పిల్లల పోషణస్థితిని మెరుగుపరిచే విధంగా అంగన్వాడి టీచర్స్ పని చేయాలని సూచించారు. పోషణ పక్షంలో భాగంగా ఏప్రిల్ 8 నుండి 22 వరకు ప్రతి గ్రామంలో పోషణ కార్యక్రమాలు నిర్వహించి పోషణ లోపం లేని సమాజం నిర్మించేలా కృషి చేయాలన్నారు. గర్భిణీలు,బాలింతలు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే ఒక్కపూట భోజనం సద్వినియోగం చేసుకోవాలి, పౌష్టిక ఆహారం తీసుకుంటేనే పుట్టే పిల్లలు ఆరోగ్యవంతంగా పుడతారున్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల కు సీమంతలు, 6 నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసనలు మరియు అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే మరియు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగినది.



KR TV క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# 30 సీట్లకి మేయర్ పదవి ఇస్తే..
# 11 సీట్లకి ప్రతిపక్ష నేత హోదా ఇవ్వరా..?



క్రాంతిన్యూస్ /విశాఖ మేయర్ పై అవిశ్వాస తీర్మానం నెగ్గిన నేపథ్యంలో మాజీ సీఎం జగన్ ఒక సుదీర్ఘ ట్వీట్ వేశారు. 98 డివిజన్లు ఉన్న విశాఖలో 30 సీట్లు గెలిచిన టీడీపీ ఏరకంగా మేయర్ సీటు కావాలని అడుగుతోందని నిలదీశారు. దీంతో ఆయనకు సోషల్ మీడియాలో కౌంటర్లు పడుతున్నాయి. మరి 11 సీట్లు వచ్చిన మీరు ప్రతిపక్ష నేత హోదా ఎలా అడుగుతున్నారని నెటిజన్లు సూటిగా ప్రశ్నిస్తున్నారు. గతంలో కాకినాడలో టీడీపీకి చెందిన మహిళా మేయర్ ని దించేసిన వైసీపీ నేతలకు విశాఖ మేయర్ గురించి మాట్లాడే అర్హత అసలు లేదంటున్నారు.

### జగన్ ఏమన్నారంటే..?

సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారని అన్నారు జగన్. ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేస్తూ, గూండాయిజం చేస్తూ, ప్రలోభాలు, బెదిరింపులకు దిగి విశాఖపట్నం మేయర్‌గా ఉన్న బీసీ మహిళను పదవినుంచి దించేయడ.. దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం అని విమర్శించారు. ప్రజల తీర్పు ప్రకారం 98 డివిజన్లు ఉన్న విశాఖ కార్పొరేషన్‌లో వైసీపీ 58 స్థానాలు గెల్చుకుందని, టీడీపీ కేవలం 30 సీట్లు మాత్రమే గెలిచిందని, మరి వారికి మేయర్ పదవి ఎలా వస్తుందని నిలదీశారు. సరిగ్గా ఈ పాయింట్ నే నెటిజన్లు హైలైట్ చేస్తున్నారు. 30 సీట్లకు మేయర్ పదవి రాదు సరే, మరి 11 సీట్లకు ప్రతిపక్ష నేత హోదా వస్తుందా జగన్ అని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష హోదా లేదంటూ తాను అసెంబ్లీకి రావడమే మానేసిన జగన్ కు, 30 సీట్లతో టీడీపీకి మేయర్ పదవి వస్తుందో లేదో తీర్పు చెప్పే అర్హత లేదంటున్నారు.

### ప్రలోభపెడతారా..?

వైసీపీ బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ యాదవ కులానికి చెందిన మహిళకు మేయర్ పదవి ఇచ్చిందని, కానీ టీడీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడి, కోట్లాది రూపాయలతో తమ కార్పొరేటర్లను ప్రలోభపెట్టి, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ, బెదిరిస్తూ అవిశ్వాస తీర్మానంలో నెగ్గిందని చెప్పారు జగన్. దీన్ని ప్రజాస్వామ్యం అంటారా? అవిశ్వాసం ప్రక్రియ స్వేచ్ఛగా జరిగిందని అనుకోవాలా..? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కూడా వెంటనే నెటిజన్లు కౌంటర్లు రెడీ చేశారు. గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక కాకినాడ మేయర్ విషయంలో కూడా ఇలాంటి సీన్ జరిగింది. కాకినాడ మహిళా మేయర్ ని వైసీపీ దించేసింది. అప్పుడు వైసీపీకి అక్కడ మెజార్టీ లేదు. టీడీపీ కార్పొరేటర్లను తమవైపు తిప్పుకొని మేయర్ ని దించేశారు. అది కరెక్ట్ అయితే ఇది కూడా కరెక్టే కదా అని ప్రశ్నిస్తున్నారు నెటిజన్లు.

### లాజిక్ మిస్సయ్యావ్ జగన్..!

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసు. అధికార దుర్వినియోగానికి ఆ ఎన్నికలు పరాకాష్ట అని చెబుతున్నారు టీడీపీ నేతలు. అలాంటి జగన్, ఇప్పుడు నీతి సూత్రాలు వల్లించడమేంటని ప్రశ్నిస్తున్నారు. వైసీపీ హయాంలో ఎంతమంది బీసీ నేతల్ని ఇబ్బంది పెట్టారని, ఇప్పుడు కొత్తగా విశాఖ మేయర్ బీసీ మహిళ అంటూ సింపతీ కార్డ్ చూపించడమేంటని ప్రశ్నిస్తున్నారు. తాను చేస్తే నీతి, పక్కవాళ్లు చేస్తే అవినీతి అనడం జగన్ కే చెల్లిందని చెబుతున్నారు.

# తిరుపతి గోశాల ఘటనలపై నలుగురు సభ్యులతో కమిటీ

**: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**



క్రాంతిన్యూస్ / తిరుపతిలోని టీటీడీ గోశాల ఘటనలపై నలుగురు సభ్యులతో కమిటీ వేయనున్నట్టు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. శనివారం గోరక్షక్ దళ్ వ్యవస్థాపకుడు కోటి శ్రీధర్, గోరక్షక్ దళ్ తెలంగాణ అధ్యక్షుడు కాలు సింగ్‌తో కలిసి గోశాలను సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడారు.గోశాల ఘటనలపై నలుగురు సభ్యులతో కమిటీ వేస్తాం. గోశాలలో ఏం జరుగుతుందో కమిటీ తేలుస్తుందని స్పష్టం చేశారు. వైసీపీ చేసిన తప్పులను తమపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గోశాల ఘటనలతో తప్పు చేసినవారు ఎవరైనా తప్పించుకోలేరని పేర్కొన్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. వైసీపీ హయాంలో గోవుల గడ్డి డబ్బు కూడా తినేశారని, ఆవులను ఒంగోలు తరలించి కమీషన్లకు అమ్మేశారని చైర్మన్‌ఆరోపించారు.గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డి అక్రమాలు అన్నీ ఇన్నీ కావని, అవినీతి బాగోతం బయటపడుతుందనే రికార్డులు ఎత్తుకెళ్లారని విమర్శించారు. మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై చర్యలుంటాయని అన్నారు. నాడు బీజేపీ నేత సుబ్రమణ్యస్వామికి గోశాలలో అన్యాయాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. టీటీడీ అంటే ఒంటికాలిపై లేచే సుబ్రమణ్యస్వామి నిజాలు తెలుసుకోవాలని సూచించారు.

# బర్రెలను ఢీకొట్టి..
## పట్టాలు తప్పిన గూడ్సు రైలు



క్రాంతిన్యూస్ / తిరుపతి జిల్లాలోని బాలాయిపల్లి మండలం జయంపు సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. శనివారం తెల్లవారుజామున గూడూరు వైపు వెళు_న్న గూడ్సు రైలుకు జయంపు సమీపంలో ట్రాక్‌పై బర్రెలు అడ్డంగా వచ్చాయి. దీంతో రైలు వాటిని ఢీకొట్టింది. అనంతరం పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో కొన్ని బర్రెలు మృతిచెందాయి. పట్టాలు తప్పడంతో గంటన్నరపాటు రైలు అక్కడే నిలిచిపోయింది. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపడ్డారు. రైలు బోగీని మళ్లీ పట్టాలపైకి చేర్చడంతో తిరిగి బయలుదేరింది.

# కర్ణాటకలో రోడ్డు ప్రమాదం.. నలుగురు ఏపీ వాసులు మృతి




క్రాంతిన్యూస్/పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లా హిందూపురం వాసులు గొర్రెలను కొనుగోలు చేసేందుకు బొలెరో వాహనంలో కర్ణాటకకు వెళ్లారు. యాద్గిర్ జిల్లాలోని షాపూర్ వైపు వెళ్తుండగా.. మార్గం మధ్యలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దేవదుర్గ తాలూకాలోని అమరాపుర క్రాస్ సమీపంలోని వంతెనను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులను నాగరాజు, సోమ, నాగభూషణ్, మురళిగా గుర్తించారు. ఈ ఘటనలో డ్రైవర్ ఆనంద్ గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గబ్బూర్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీస్ స్టేషన్‌కు శ్రీరెడ్డి..
# ఇక జైలుకేనా..?

క్రాంతిన్యూస్ / కూటమి ప్రభుత్వం కొలువు దీరినప్పటి నుంచీ సోషల్ మీడియాలో ఒకటే టాక్. శ్రీరెడ్డి అరెస్ట్ ఎప్పుడు అంటూ. ఫస్ట్ వికెట్ శ్రీరెడ్డినే అనుకున్నారు. అధికారంలోకి రాగానే లోపలేస్తారని అనుకున్నారు. రెడ్‌బుక్‌లో ఆమె పేరే ముందుందని భావించారు. లేట్ అవుతున్నా కొద్దీ తెలుగు తమ్ముళ్లు, జనసైనికుల్లో అసహనం, ఆగ్రహం పెరుగుతోంది. శ్రీరెడ్డిని ఎలాగైనా లోపలేయాల్సిందేనంటూ సోషల్ మీడియాలో రచ్చ జరుగుతోంది. తెలివైన శ్రీరెడ్డి ముందుగానే తలొగ్గింది. తనను క్షమించండి లోకేశ్ అన్నా అంటూ ఏడుపు మొదలుపెట్టింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు సారీ సారీ.. తనను వదిలేయండి.. రాష్ట్రం విడిచి వెళ్లిపోతానంటూ చేతులెత్తి మొక్కింది. కాళ్లా వేళ్లా పడినంత పని చేసింది. ఆ వేడుకోలు ఎఫెక్టో ఏమో.. శ్రీరెడ్డిపై ఉన్న కేసులపై విచారణ కాస్త స్తబ్దుగా మారిందంటున్నారు. కానీ%ా.

### పోలీస్ స్టేషన్‌కు శ్రీరెడ్డి..

శ్రీరెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. విజయనగరం జిల్లా పూసపాటిరేగ పీఎస్‌కు వచ్చారామె. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌పై అసభ్యకర పోస్టులు పెట్టారంటూ శ్రీరెడ్డిపై ఫిర్యాదు నమోదైంది. గతేడాది నవంబర్ 13న నెల్లిమర్ల పీఎస్‌లో శ్రీరెడ్డిపై కేసు నమోదైంది. ఈ ఫిర్యాదుపైనే శ్రీరెడ్డిని విచారించారు సీఐ రామకృష్ణ. విచారణ అనంతరం 41ఏ నోటీసులు ఇచ్చి పంపించారు. అవసరమైతే మళ్లీ విచారణకు రావాల్సి ఉంటుందని చెప్పారు. ఇదీ సంగతి.

ఏపీ వ్యాప్తంగా కేసులు

బుతులు తిట్టడం, అనుచిత పోస్టులు పెట్టడం తదితర ఆరోపణలతో.. శ్రీరెడ్డి మీద ఏపీ వ్యాప్తంగా అనేక పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఓ 6 కేసుల్లో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గత ఫిబ్రవరిలో హైకోర్టును ఆశ్రయించారు శ్రీరెడ్డి. చిత్తూరు పీఎస్‌లలో బెయిలబుల్ సెక్షన్లే పెట్టారు అక్కడి పోలీసులు. విశాఖ జిల్లా స్టేషన్లలో నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ ఇచ్చింది కోర్టు. ఇంకా అనేక జిల్లాల్లో కేసులు ఉన్నాయి. వాటిలో ఒక కేసులో భాగంగా.. విజయనగరం జిల్లా నెల్లిమర్ల పోలీసుల ముందు అటెండ్ అయ్యారు శ్రీరెడ్డి.

### శ్రీరెడ్డిని వదిలేస్తారా?

ఎందుకోగానీ శ్రీరెడ్డి మీద స్పీడ్ తగ్గించారని అంటున్నారు. బోరుగడ్డ అనిల్‌ను తొలినాళ్లలోనే లోపలేశారు. రాజమండ్రి జైల్లో ఊచలు లెక్కబెట్టించారు. బోరుగడ్డలానే శ్రీరెడ్డి కూడా చంద్రబాబు, పవన్ కుటుంబ



సభ్యుల మీద ఇష్టం వచ్చినట్టు చెలరేగిపోయింది. నోటికొచ్చినట్టు మాట్లాడింది. మరి, శ్రీరెడ్డిని ఇంకా ఎందుక ఉపేక్షిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు కూటమి కార్యకర్తలు. పోసాని కూడా మీడియా ముందు నోరేసుకుని పడితే.. ఆయన నోటికి తాళం వేసేలా.. చేతులకు బేడీలేశారు. వల్లభనేనికి సైతం చెక్ పెట్టారు. శ్రీరెడ్డి మాత్రం రెడ్ బుక్ వేట నుంచి ఎలా తప్పించుకుంటున్నారో అర్థం కావట్లేదని అంటున్నారు. ఇప్పుడు వీడియోలు పెట్టడం మానేసినా.. గతంలో పెట్టిన చెండాలపు వీడియోలకు ఇప్పుడు శిక్షించాల్సిందేననే డిమాండ్ కూటమి నేతల నుంచి గట్టిగా వినిపిస్తోంది.

# సభ బీసీలది.. కానీ డామినేషన్ సజ్జలది..!




క్రాంతిన్యూస్ / సజ్జల ఈజ్ బ్యాక్.. అవును కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్న సజ్జల ఇప్పుడు మీడియా ముందుకొచ్చారు. ఆయన కమ్ బ్యాక్ కోసం వైసీపీ ఏకంగా ఓ సభ పెట్టుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఆ సభ బీసీలది. మరి బీసీ సభలో ఓసీ నాయకుడు సజ్జల ఎందుకు అనే అనుమానం అందరికీ రావడం కామన్. సభ బీసీలది అయినా వైసీపీలో బీసీల తరపున మాట్లాడే నాయకులెవరూ లేరని కాబోలు సజ్జలని తెరపైకి తెచ్చారు. ఆయనతోనే ఉపన్యాసం ఇప్పించారు. వైసీపీ బీసీల పార్టీ అని చెబుతూ.. బీసీలకు పెద్దగా మాట్లాడే ఛాన్స్ ఇవ్వకుండా సజ్జలే లీడ్ తీసుకోవడం ఇక్కడ విశేషం. దీంతో టీడీపీ నేతలు ఓ రేంజ్ లో ట్రోలింగ్ మొదలు పెట్టారు. వైసీపీలో బీసీ నేతల పరిస్థితి ఏంటో ఈ సభతోనే అర్థమైపోయిందని అంటున్నారు టీడీపీ నేతలు.

### సజ్జల సడన్ ఎంట్రీ..

ఇటీవల కొంతకాలంగా సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కార్యక్రమాల్లో కనపడ్డంలేదు. సహజంగా జగన్ ఎక్కడుంటే ఆయన కూడా అక్కడ ఉండాలి. కానీ ఆయన లేకుండానే జగన్ నాలుగైదు సార్లు జనంలోకి వచ్చారు. పార్టీ ఆఫీస్ లో కూడా మీటింగ్ లు జరిగాయి. సజ్జల లేకపోవడంతో చాలామందికి చాలా అనుమానాలొచ్చాయి కానీ, ఆయన ఇప్పుడు సడన్ ఎంట్రీ ఇవ్వడం విశేషం. ఇటీవల పొలిటికల్ అఫైర్స్ కమిటీ నాయకత్వం కూడా సజ్జలకే జగన్ అప్పగించడం మరో విశేషం. దీంతో జగన్ వద్ద ఆయన ప్రయారిటీ ఏమాత్రం తగ్గలేదని రుజువైంది.

### సజ్జలపై గరం గరం..

అధికారంలో ఉన్నప్పుడు సకల శాఖల మంత్రి అనే అపవాదు మోశారు సజ్జల. పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామందికి ఆయన టార్గెట్ అయ్యారు. కొందరు బయటపడి మాట్లాడేశారు, మరికొందరు సైలెంట్ గా ఉన్నారు. ఇంకొందరు ఏకంగా పార్టీ నుంచి బయటకొచ్చేసి కోటరీ అంటూ కేకలు వేశారు, కానీ ఫలితం లేదు. జగన్ మాత్రం సజ్జలపై పూర్తి నమ్మకంతో ఉన్నారు. పార్టీ వ్యవహారాల్లో ఆయనకు పెద్దపీట వేశారు. ఇక తాజాగా బీసీ మీటింగ్ కూడా సజ్జల నేతృత్వంలోనే జరిగింది.

వైసీపీ బీసీ సెల్ మీటింగ్ కి మాజీ మంత్రులు జోగి రమేష్, ధర్మాన కృష్ణదాస్, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్ సహా అన్ని జిల్లాలనుంచి బీసీ నేతలు హాజరయ్యారు. అయితే కీలక ఉపన్యాయం మాత్రం సజ్జలదే. బీసీలంటే బ్యాక్ బోన్ క్యాస్ట్ అనే విషయాన్ని జగన్ నిరూపించారని అన్నారు సజ్జల. వైసీపీ నేతలు ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేయాలని, పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని సూచించారు. గతంలో కంటే మెరుగ్గా పూర్తిస్థాయి కమిటీలను ఈసారి నియమించుకుందామని అన్నారాయన. విశాఖలో బీసీ మహిళను మేయర్ పీఠం నుంచి తప్పించారని విమర్శించారు.

అంతా బాగానే ఉంది కానీ సజ్జల రీఎంట్రీ కోసం బీసీ మీటింగ్ ని ఎంచుకోవడం హాస్యాస్పదం అంటున్నారు టీడీపీ నేతలు. బీసీ పార్టీ అంటే టీడీపీయేనని, బీసీలకు అవకాశాలిచ్చి, నేతలుగా ఎదిగే తోడ్పాటునిచ్చింది, ఇస్తోంది కూడా టీడీపీయేనని చెప్పారు. బీసీల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదని వారు కౌంటర్లిచ్చారు.

# పిట్టా లక్ష్మీనారాయణ స్మరణలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు

పరకాల,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): శాయంపేట మండలం లోని తహరపూర్ గ్రామ పిట్ట సుధాకర్ మరియు ఆర్టీసీ డ్రైవర్ పిట్ట సుమన్ గారల తండ్రి పిట్టా లక్ష్మీనారాయణ గారీ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై లక్ష్మీనారాయణ గారి చిత్రపటానికి పూలు సమర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిన పరకాల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య మరియు తహరాపూర్ గ్రామ వార్డు మెంబర్ కొమ్ముల సంతోష్ జిల్లా బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు కొమ్ముల నాని విజయ్ కుమార్ రాష్ట్ర బీఆర్ఎస్ యువజన నాయకులు తాహరాపూర్ గ్రామ వార్డు సభ్యులు మరియు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేణుకుంట్ల సుమన్ వార్డు సభ్యులు రేణుకుంట్ల కుమార్ పద్మశాలి నాయకులు బడుగు దామోదర్ ఆటోడ్రైవర్ యూనియన్ నాయకులు చాగంటి రాజయ్య లు కార్యక్రమంలో పాల్గొన్నారు



# జాన్ పాక లో ఎక్సయిస్ దాడులు

## 500 లీటర్ల షుగర్ పానకం ధ్వంసం.. ఇద్దరిపై కేసు నమోదు

పరకాల,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలోని జాన్ పాక శివారులో దాడులు నిర్వహించి గుడుంబా తయారీ కై నిల్వ ఉంచిన (500) లీటర్ల





షుగర్ పానకం ను ధ్వంసం చేసి, (5) లీటర్ల గుడుంబా, (25) కేజీల షుగర్ ను స్వాధీనం చేసుకొని బాదావత్ శ్రీను,బానోత్ సురేష్ ల పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో పాల్గొన్నవారు సిఐ పి. తాతాజీ, ఎస్సై వై. జ్యోతి, సిబ్బంది : లక్ష్మణ చారి, రవీందర్, సమ్మయ్య, విజయ్ కుమార్.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కరీంనగర్ నారాయణ ప్రభంజనం




కరీంనగర్,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్):శనివారం విడుదలైన, జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కరీంనగర్ విద్యార్థులు విజయ డంకా మోగించారు, 10వేల లోపు ముగ్గురు విద్యార్థులు, 20 వేల లోపు నలుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించారని, కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలియజేశారు, సాధారణ విద్యార్థులతో, అసాధారణ ఫలితాలు సాధించామని, కళాశాల అసోసియేట్ డీన్ రమేష్ రెడ్డి, ఏజీఎం తిరుపతి సంతోషాన్ని వ్యక్తపరిచారు, అత్యుత్తమ ర్యాంకులు, సాధించడానికి సహకరించిన అధ్యాపకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు, స్థాపించిన మొదటి సంవత్సరం ఉండే అత్యుత్తమ ఫలితాలతో నారాయణ తుఫాను సృష్టిస్తుంది అని డీన్ రమేష్ అన్నారు, పరిమిత సీట్లతో, నాణ్యమైన విద్యను, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో శిక్షణ ఇవ్వడం కారణంగానే ఈ ఫలితాలు వచ్చాయని ఏజీఎం తిరుపతి అన్నారు, కరీంనగర్లో కార్పొరేట్ పేరు చెప్పుకొని కొన్ని విద్యాసంస్థలు, తల్లిదండ్రులని మోసం చేస్తున్నారని, నారాయణ విద్యాసంస్థలు దేశవ్యాప్తంగా 700, తెలంగాణ రాష్ట్రంలో 150 కి పైగా విద్యాసంస్థలు ఉన్నాయని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవి అన్నారు,




# డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

## -21 ఏప్రిల్ మాణిక్యాపూర్ నుండి పోరుయాత్ర ప్రారంభం.



భీమదేవరపల్లి ఏప్రిల్ 19 (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కేంద్రంలోనీ మహిళా సమాఖ్య భవనంలో జేఏసీ మరియు మహిళా సంఘాల ఆధ్వర్యంలో శనివారం రోజున డ్రగ్స్ నివారణ పోరు యాత్ర గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 21 సోమవారం రోజున మాణిక్యపూర్ గ్రామంలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర జరుగనున్నందున ఈరోజు వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం రావడం జరుగుతుంది. కావున మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు, దళిత బహుజన సంఘాలు డ్రగ్స్ నిర్మూలన కోరుకునే ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పోరు యాత్రను విజయవంతం చేయాలని కోరు కుంటున్నాం. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎస్సై సాయిబాబు, ఎంఈఓ సునీత, ఎంపీడీవో వీరేశం ఏపిఓ దేవానందం, డాక్టర్ సుధాకర్ డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర కోఆర్డినేటర్ చెప్యాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి,గాండ్ల పద్మ, మహిళా సమాఖ్య ఎండి షబానా కోఆర్డినేటర్, మేకల వీరన్న యాదవ్ లక్ష్మణ్ గౌడ్, దండు లక్ష్మి, మాజీ మహిళా అధ్యక్షురాలు రజిత,ఎర్ర కార్తీక్,వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసి


## వినతి పత్రం అందజేసిన బేడ బుడిగ జంగాల రాష్ట్ర, జిల్లాల నాయకులు.



హైదరాబాద్/ హుజురాబాద్ ఏప్రిల్ 19( క్రాంతిన్యూస్ ): హైదరాబాదులో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ శనివారం రోజున కలిసి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర నాయకులు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీని తెలంగాణలో నివసిస్తున్న బేడ బుడగ జంగాలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకపోవడం జరిగింది. అదేవిధంగా ఏ గ్రూపులో 15 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏ గ్రూపులో మేజర్ కులమైన బుడుగ జంగాలకు చైర్మన్ పదవి ఇవ్వాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పత్తి భాషా శివ, రాష్ట్ర కో సెక్రెటరీ కళ్లెం ముత్తు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దేవుడు కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పెర జంగయ్య, కుల పెద్దలు పత్తి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి జర్నలిస్టుల అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

- జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం...
- తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత
- అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



కూకట్ పల్లి,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ఈరోజు వడ్డేపల్లి రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె.దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము, కైలాష్, మహేందర్, సాగర్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు యాదవ్ సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన నిరుపేదలనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కొరకు ఎంపిక చేయాలి

## మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్



పరకాల (క్రాంతిన్యూస్ )జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులకు ఇండ్ల మంజూరు కొరకు ఎంపిక చేయడం మరియు గృహ నిర్మాణం చేపట్టడం పై యంపీడీఓ పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా అర్హత కలిగిన నిరుపేదలనే ఎంపిక చేయాలని ఆదేశించారు

జనాభా దామాషా ప్రకారం మొదటి విడతగా నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా యంపీడీఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ గృహాల మంజూరు చేసిన వెంటనే గృహాలు నిర్మించుకుంటే బేస్మెంట్ పూర్తి కాగానే లక్ష రూపాయలు

గోడలు పూర్తి కాగానే మరొక లక్ష, స్లాబ్ వేసిన వెంటనే మరొక రెండు లక్షలు మొత్తం పని పూర్తి కాగానే మరొక లక్ష రూపాయలు వెరసి మొత్తం 5 లక్షలు చెల్లించడం జరుగుతుంది అని అన్నారు

ప్రతి స్థాయిలో ఇంజనీరింగ్ సిబ్బంది జియొటాగింగ్ ఫోటో క్యాప్చర్ చేయడం జరుగుతుందని వారు అన్నారు ఇండ్ల మంజూరు విషయంలో ఎవరు కూడా మధ్యవర్తుల వద్దకు వెళ్లకూడదని ముగ్గు పోయడం నుండి పని పూర్తి అయ్యే వరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శి నుండి జిల్లా కలెక్టర్ వరకు పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# వారి ధాన్యం కొనుగోలు చేసిన ఐకెపి

పరకాల,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో పరకాల మండలంలోని పోచారం,లక్ష్మీపురం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మరియు ఐకెపి నోడల్ ఆఫీసర్ జ్యోతి . ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, బుడిమె రాజయ్య మరియు పోచారం గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి అశోక్, పరకాల సమన్వయ కమిటీ సభ్యులు కొలిపాక చందు, కోరే శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ కొలిపాక అర్జున్ పిఏసిఎస్ పరకాల కార్యనిర్వహణాధికారి నాగరాజు, రాయపర్తి మాజీ ఎంపీటీసీ పర్నం మల్లారెడ్డి, లక్ష్మీపురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ పల్లెబోయిన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆలేటి రవిందర్, చిలువేరు మల్లయ్య మరియు గ్రామ కమిటీ సభ్యులు పల్లెబోయిన భాస్కర్,బండారి నరేష్, మంగళపెల్లి సాంబయ్య, పి .మొగిలి సెంటర్ ఇంచార్జీ రమేష్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కార్యకర్తలు రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కొబ్బరిపాలను తాగితే ఎన్ని లాభాలో

హెల్త్ న్యూస్,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): వేసవి కాలంలో కొబ్బరి నీళ్లను తాగితే వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే. శరీరంలోని వేడిని తగ్గించడంలో కొబ్బరి నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. డీహైడ్రేషన్ బారి నుంచి రక్షిస్తాయి. ఎండ దెబ్బ తగలకుండా చూస్తాయి. ఇలా కొబ్బరి నీటిని తాగితే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొబ్బరి నీళ్లే కాదు, కొబ్బరి పాలు కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కొబ్బరిని మిక్సీలో పట్టి అందులో నీళ్లను కలుపుతూ ఆ మిశ్రమాన్ని వస్త్రంలో చుట్టి బాగా పిండి కొబ్బరి పాలను తయారు చేస్తారు. ఈ పాలను మనం ఇంట్లోనూ కొబ్బరితో తయారు చేసుకోవచ్చు. కొబ్బరిపాలను రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతుంటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పాలు మనకు ఏవిధంగా మేలు చేస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం.



**జీర్ణ సమస్యలకు..**

పాలు అంటే సహజంగానే కొందరికి అలర్జీ ఉంటుంది. పాలను తాగితే కొందరికి సరిగ్గా జీర్ణం కావు. అలాగే కొందరికి పాలలో ఉండే లాక్టోజ్ అనే చక్కెర కారణంగా అలర్జీలు వచ్చి దురదలు పెడతాయి. అలాంటి వారందరూ కొబ్బరిపాలను ప్రత్యామ్నాయంగా తాగవచ్చు. వీటిల్లో లాక్టోజ్ ఉండదు. కనుక అలర్జీ బెడద ఉండదు. అలాగే కొబ్బరిపాలలో ఉండే ఫైబర్ పాలను సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణాశయం, పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**గుండె ఆరోగ్యానికి..**

కొబ్బరిపాలలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ముఖ్యంగా గజ్జి, తామర వంటి చర్మ సమస్యలు లేదా ఇన్ ఫెక్షన్లతో బాధపడుతున్నవారు కొబ్బరిపాలను తాగితే మేలు జరుగుతుంది. కొబ్బరిపాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ తగ్గుతుంది. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. కొబ్బరిపాలను తాగుతుంటే జీర్ణాశయంలో ఉండే పుండ్లు, అల్సర్లు నయమవుతాయి.

**పోషకాలు అధికం..**

**100** ఎంఎల్ కొబ్బరిపాలను తాగడం వల్ల సుమారుగా **169** క్యాలరీల శక్తి లభిస్తుంది. **1.1** గ్రాముల ప్రోటీన్లు, **16.9** గ్రాముల కొవ్వులు, **14.6** గ్రాముల శాచురేటెడ్ ఫ్యాట్స్, **3.3** గ్రాముల పిండి పదార్థాలు, **2** గ్రాముల చక్కెర ఉంటాయి. కొబ్బరిలో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లతోపాటు లారిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. అలాగే కొబ్బరిపాలను సేవిస్తే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇలా కొబ్బరిపాలను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# పెరుగు, బెల్లం మిశ్రమాన్ని రోజూ తినండి..
## ఎన్ని లాభాలు కలుగుతాయో మీరే చూస్తారు..

హెల్త్ న్యూస్,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): వేసవి కాలంలో అందరూ చల్లని పదార్థాలను లేదా శరీరానికి చలువ చేసే ఆహారాలను తింటుంటారు. అలాంటి ఆహారాల్లో పెరుగు కూడా ఒకటి. ఈ కాలంలో పెరుగును చల్లగా తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇది మన శరీరంలోని వేడిని తగ్గించి వేసవి తాపం నుంచి ఉపశమనం అందిస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా చూస్తుంది. ఎండ దెబ్బ నుంచి రక్షిస్తుంది. అయితే పెరుగులో కాస్త బెల్లం కలిపి ఇంకా ఎంతో మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగులో బెల్లం కలిపి తినడం వల్ల ఎన్నో పోషకాలను పొందవచ్చు. పెరుగు, బెల్లం మిశ్రమాన్ని తింటే జీర్ణాశయంలో ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మలబద్దకాన్ని తగ్గిస్తాయి. పెరుగు ప్రో బయోటిక్ ఆహారాల జాబితాకు చెందుతుంది. ఇది జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.



**మహిళల సమస్యలకు..**

పెరుగు, బెల్లం మిశ్రమంలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. పెరుగు, బెల్లం మిశ్రమాన్ని తినడం వల్ల మహిళలకు నెలసరి సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అధిక రక్తస్రావం తగ్గుతుంది. ముఖ్యంగా కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. పెరుగు, బెల్లం మిశ్రమం ద్వారా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్న వారు పెరుగు, బెల్లం మిశ్రమాన్ని తింటే మేలు జరుగుతుంది. ఈ మిశ్రమాన్ని తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**నాడీ మండల వ్యవస్థకు..**

పెరుగులో బెల్లం కలిపి తింటే రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అయి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. నాడీ సంబంధ వ్యాధులు తగ్గుతాయి. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఈ మిశ్రమాన్ని తీసుకుంటుంటే పురుషుల్లో లైంగిక పటుత్వం పెరుగుతుంది. శృంగారంలో యాక్టివ్‌గా పాల్గొంటారు. పెరుగు, బెల్లం మిశ్రమంలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. హైబీపీ తగ్గుతుంది. బీపీ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది.

**ఎముకల ఆరోగ్యానికి..**

పెరుగు, బెల్లం మిశ్రమంలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. ఈ మిశ్రమంలో ఉండే ఐరన్ దగ్గు, జలుబు వంటి అనారోగ్య సమస్యలను తగ్గిస్తుంది. పెరుగు, బెల్లం మిశ్రమంలో పలు రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. ఈ మిశ్రమాన్ని రోజూ తింటే శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. ఇలా ఈ మిశ్రమాన్ని రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే కఫం సమస్య అధికంగా ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రాత్రి పూట తినకూడదు. మధ్యాహ్నం తినాలి.

# రోజుకు అసలు ఎన్ని అరటి పండ్లను తినవచ్చు..? ఏయే అనారోగ్యాలు ఉన్నవారు ఈ పండ్లను తినకూడదు..?

హెల్త్ న్యూస్,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉండే పండ్లలో అరటి పండ్లు కూడా ఒకటి. అరటి పండ్లు ధర కూడా తక్కువగానే ఉంటాయి. కనుక ఎవరైనా ఈ పండ్లను కొని తినవచ్చు. అరటి పండ్లు మనకు అందించే ప్రయోజనాలు అమోఘమనే చెప్పాలి. అనేక పోషకాలు ఈ పండ్లలో ఉంటాయి. అరటి పండ్లలో మాంగనీస్, పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఒక మీడియం సైజ్ అరటి పండును తింటే మనకు సుమారుగా 105 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలె 27 గ్రాములు, ఫైబర్ 3 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, విటమిన్ సి 10 మిల్లీగ్రాములు, విటమిన్ బి6 0.43 మిల్లీగ్రాములు, పొటాషియం 422 మిల్లీగ్రాములు లభిస్తాయి. అలాగే మాంగనీస్, మెగ్నిషియం కూడా అధిక మొత్తంలో మనకు అరటి పండ్ల ద్వారా లభిస్తాయి. అందువల్ల ఈ పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు.

**రోజుకు 1 పండును తినవచ్చు..**

అరటి పండ్లలో అనేక వృక్ష సంబంధ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం వారంలో కనీసం 5 సార్లు పండ్లను తింటే తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తేలింది. కనుక అరటి పండ్లను తరచూ తినవచ్చు. అయితే ఈ పండ్లను రోజుకు ఎన్ని తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు పరిశోధకులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. అరటి పండ్లను మరీ అతిగా తినకూడదు. ఆరోగ్యవంతమైన వ్యక్తులు రోజుకు 2 వరకు అరటి పండ్లను మాత్రమే తినాలి. ఎక్కువగా తింటే బరువు పెరుగుతారని పరిశోధకులు చెబుతున్నారు. ఇక ఏవైనా అనారోగ్య సమస్యలు ఉన్నవారు రోజుకు 1 అరటి పండును తినవచ్చు. మోతాదుకు మించితే దుష్పరిణామాలు ఎదురవుతాయని అంటున్నారు.



**బరువు ఎక్కువగా ఉన్నవారు తినకూడదు..**

అరటి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా అసిడిటీ, మలబద్దకం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే అరటి పండ్లను మరీ అతిగా తింటే ఫైబర్ అధికంగా చేరుతుంది కనుక అజీర్తి వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో పొట్టలో గ్యాస్ తయారవుతుంది. కాబట్టి ఈ పండ్లను మోతాదులోనే తినాలి. అలాగే అరటి పండ్లను అధికంగా తింటే బరువు పెరిగే అవకాశం ఉంటుంది. బక్క పలుచగా ఉండే వారు లేదా వ్యాయామం, శారీరక శ్రమ చేసేవారు అరటి పండ్లను కాస్త ఎక్కువగానే తినవచ్చు. కానీ బరువు ఎక్కువగా ఉన్నవారు, కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నవారు, బరువు తగ్గాలని చూస్తున్న వారు అరటి పండ్లను అధికంగా తినకూడదు. రోజుకు ఒక పండు కన్నా ఎక్కువగా తినకూడదు.

**అతి నిద్ర సమస్య ఉన్నవారు..**

అరటి పండ్లను తింటే తక్షణ శక్తి లభిస్తుంది. నీరసంగా, అలసటగా ఉన్నవారు ఈ పండ్లను 2 వరకు తినవచ్చు. మరీ అతిగా తింటే శరీరంలో అధికంగా క్యాలరీలు చేరుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది సెరటోనిన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. కానీ అతి నిద్ర సమస్య ఉన్నవారు అరటి పండ్లను తినకూడదు. ఇలా అరటి పండ్లను తినే విషయంలో జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. దీంతో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

## బట్లర్ విధ్వంసక ఇన్నింగ్స్..
# రికార్డు లక్ష్యాన్ని ఛేదించిన గుజరాత్

స్పోర్ట్స్ న్యూస్,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఐపీఎల్ 18వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. సొంతగడ్డపై రెచ్చిపోయిన శుభ్‌మన్ గిల్ సేన టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్స్ కు షాకిచ్చింది. భారీ ఛేదనలో వికెట్ కీపర్ జోస్ బట్లర్(97) విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించడంతో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్లు విఫలమైనా.. బట్లర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(43)తో కలిసి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 119 రన్స్ జోడించడంతో ఐపీఎల్ చరిత్రలో రికార్డు లక్ష్యాన్ని ఛేదించింది గుజరాత్. ఫలితంగా టేబుల్ టాపర్‌కు రెండో ఓటమి ఎదురైంది.



సొంతగడ్డపై గుజరాత్ టైటన్స్ పంజా విసిరింది. టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెక్ పెట్టింది. 204 పరుగుల లక్ష్య ఛేదనలో జోస్ బట్లర్(97 నాటౌట్) మెరుపు హాఫ్ సెంచరీతో కదం తొక్కగా 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఛేదనలో గుజరాత్‌కు ఆదిలోనే పెద్ద షాక్ తగిలింది. ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్(7)ను కరుణ్ నాయర్ రనౌట్ చేశాడు. దాంతో, 14 పరుగులకే తొలి వికెట్ పడింది. ఆ తర్వాత సాయి సుదర్శన్(36) అండగా జోస్ బట్లర్(97 నాటౌట్) ఢిల్లీ బౌలర్లను ఉతికేశాడు. వీళ్లిద్దరూ రెండో వికెట్‌కు 60 రన్స్ జోడించి గుజరాత్‌ను పటిష్ట స్థితిలో నిలిపారు.

అయితే.. ప్రమాదకరంగా మారుతున్న ఈ ద్వయాన్ని కుల్దీప్ యాదవ్ విడదీశాడు. డేంజరస్ సుదర్శన్‌ను ఔట్ చేసి ఢిల్లీకి రెండో వికెట్ అందించాడు. మిచెల్ స్టార్క్ వేసిన 15వ ఓవర్లో రెచ్చిపోయిన బట్లర్ వరుసగా 4, 4, 4, 4, 4 బాది 20 రన్స్ పిండుకున్నాడు. దాంతో, గుజరాత్ గెలుపు వాకిట నిలిచింది. విజయానికి 11 పరగుల దూరంలో రూథర్‌ఫోర్డ్ ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన రాహుల్ తెవాటియా(6) ఆఖరి ఓవర్లో సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత బంతికి వైడ్ రూపంలో 5 రన్స్ వచ్చాయి. దాంతో, గుజరాత్ ఖాతాలో ఐదో విజయం చేరింది.

### అక్షర్, అశుతోష్ దంచేయగా

అహ్మాదాబాద్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్ చేసింది. గుజరాత్ టైటాన్స్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఢిల్లీ బ్యాటర్లు సమిష్టిగా కదం తొక్కారు. అక్షర్ పటేల్(33) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా ఓపెనర్ కరుణ్ నాయర్(31) మరోసారి విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ప్రసిద్ కృష్ణ(4-41) హడలెత్తించినా.. ఆఖర్లో ఫినిషర్ అశుతోష్ శర్మ(37) సిక్సర్ల మోతతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. దాంతో, ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది.

# అజారుద్దీన్‌కు బిగ్ షాక్

స్పోర్ట్స్ న్యూస్,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): టీమిండియా మాజీ కెప్టెన్ మొహమ్మద్ అజారుద్దీన్‌కు భారీ షాక్ తగిలింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో (ఉప్పల్ స్టేడియం) నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరును తొలగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశించారు. లార్డ్స్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్‌పై విచారణ జరుపుతూ ఈ మేరకు తీర్పునిచ్చారు.




అజారుద్దీన్ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా ఉన్న కాలంలో నార్త్ స్టాండ్‌కు తన పేరును పెట్టుకున్నాడు. ఈ నిర్ణయం చెల్లదని జస్టిస్ ఈశ్వరయ్య స్పష్టం చేశారు. ఈ నిర్ణయంలో విరుద్ధ ప్రయోజనాలున్నాయని తెలిపారు. వెంటనే నార్త్ స్టాండ్ కు అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సీఏను ఆదేశించారు. టికెట్లపై ఇక నుంచి అజారుద్దీన్ పేరును ముద్రించరాదని తేల్చి చెప్పారు. కాగా, 2019లో అజారుద్దీన్ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉండగా.. ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు తన పేరును పెట్టుకున్నాడు. ఆ ఏడాది డిసెంబర్ 7న భారత దిగ్గజ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ ఈ స్టాండ్‌ను ప్రారంభించారు. అజారుద్దీన్ భారత్ తరఫున 99 టెస్టులు, 334 వన్డేలు ఆడి మొత్తంగా 29 సెంచరీలు చేశాడు.

# కేకేఆర్‌తో జతకట్టిన అభిషేక్ నాయర్

స్పోర్ట్స్ న్యూస్,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): టీమిండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ ఐపీఎల్ 2025 సీజన్ కోసం డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్‌తో జతకట్టాడు. నాయర్ టీమిండియా అసిస్టెంట్ కోచ్‌గా ఎంపిక కాకముందు (గత సీజన్‌లో) కేకేఆర్ సపోర్టింగ్ స్టాఫ్‌లో సభ్యుడిగా ఉన్నాడు. టీమిండియా పదవి



ఊడటం? ఖాయమని తెలిసాక నాయర్ మళ్లీ కేకేఆర్‌లో చేరిపోయాడు. నాయర్‌ను తిరిగి తమ సహాయక బృందంలోకి ఆహ్వానిస్తున్నామని కేకేఆర్ యాజమాన్యం అధికారికంగా వెల్లడించింది. నాయర్ గతేడాది జులైలో టీమిండియా అసిస్టెంట్ కోచ్‌గా ఎంపికయ్యాడు. అతని పదవీకాలం ఈ ఏడాది జులైతో ముగుస్తుంది. బీసీసీఐ నాయర్ కాంట్రాక్ట్ పునరుద్ధరించకూడదని నిర్ణయించింది. దీంతో నాయర్ తన పదవీకాలం మరో మూడు నెలలు ఉండగానే టీమిండియా పదవికి గుడ్‌బై చెప్పి తన పాత జట్టు కేకేఆర్‌లో చేరిపోయాడు. నాయర్‌తో పాటు టీమిండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్, స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్ కాంట్రాక్ట్‌లను కూడా పునరుద్ధరించకూడదని బీసీసీఐ నిర్ణయించింది.

కాగా, గత ఐపీఎల్ సీజన్‌లో కేకేఆర్ ఛాంపియన్‌గా నిలవడంలో అభిషేక్ నాయర్ కీలకపాత్ర పోషించాడు. అయితే కేకేఆర్ పరిస్థితి ఈ సీజన్‌లో భిన్నంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఆ జట్టు 7 మ్యాచ్‌ల్లో కేవలం మూడే విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. నాయర్ చేరికతో కేకేఆర్ ఆటతీరులో మార్పు వస్తుందేమో చూడాలి. ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్ టేబుల్ టాపర్లుగా కొనసాగుతున్నాయి.

## వెస్టిండీస్‌కు గుండె కోత..
# 10.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించినా..!




స్పోర్ట్స్ న్యూస్,19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో వెస్టిండీస్‌కు గుండె కోత మిగిలింది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో గెలిచినా కరీబియన్ జట్టు వరల్డ్‌కప్‌కు అర్హత సాధించలేకపోయింది. థాయ్‌లాండ్‌తో ఏప్రిల్ 19 జరిగిన డు ఆర్ డై మ్యాచ్‌లో వెస్టిండీస్ 6 వికెట్ల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన థాయ్‌లాండ్ 46.1 ఓవర్లలో 166 పరుగులకు ఆలౌట్ కాగా.. వెస్టిండీస్ కేవలం 10.5 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. అయినా 0.013 రన్‌రేట్ తేడాతో వరల్డ్‌కప్ బెర్త్‌ను కోల్పోయింది.

పాయింట్ల పరంగా విండీస్‌తో సమానంగా ఉన్నప్పటికీ.. రన్‌రేట్ కాస్త ఎక్కువగా ఉండటంతో బంగ్లాదేశ్ ప్రపంచకప్ బెర్త్‌ను దక్కించుకుంది. ఈ టోర్నీలో పాక్ ఆడిన 5 మ్యాచ్‌ల్లో గెలిచి తొలి ప్రపంచకప్ బెర్త్‌ను ఖరారు చేసుకోగా.. రెండో బెర్త్ కోసం వెస్టిండీస్, బంగ్లాదేశ్ పోటీపడ్డాయి. ఇరు జట్లు చెరో 5 ?మ్యాచ్‌ల్లో తలో మూడు గెలువగా, రన్‌రేట్ కాస్త ఎక్కువగా ఉండటం చేత బంగ్లాదేశ్ వరల్డ్‌కప్‌కు అర్హత సాధించింది.

కాగా, పాక్ వేదికగా జరిగిన మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్-2025లో మొత్తం ఆరు జట్లు (పాకిస్తాన్, బంగ్లాదేశ్, వెస్టిండీస్, ఐర్లాండ్, స్కాట్లాండ్, థాయ్‌లాండ్) పాల్గొన్నాయి. ఇందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన పాక్, బంగ్లాదేశ్ వరల్డ్‌కప్‌కు అర్హత సాధించాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో భారత్ వేదికగా మహిళల వన్డే వరల్డ్‌కప్ జరుగనుంది. ఈ టోర్నీకి భారత్ సహా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్ నేరుగా అర్హత సాధించగా.. పాక్, బంగ్లాదేశ్ క్వాలిఫయర్స్ ద్వారా క్వాలిఫై అయ్యాయి.

క్రాంతి
ఆదివారం 20 ఏప్రిల్ 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

## సినిమాను ఖూనీ చేద్దామనుకునే

# దుష్టశక్తులకు ఇదే నా వార్నింగ్: విజయశాంతి

:



సినిమాలపై తప్పుడు ప్రచారం చేసేవారు తమ పద్ధతి మార్చుకోవాలని సీనియర్ నటి విజయశాంతి హెచ్చరించారు. కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' . తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ అటు మాస్‌తో పాటు, ఇటు క్లాస్‌ను అలరిస్తోంది. ఈ క్రమంలో బ్లాక్‌బస్టర్ సక్సెస్ మీట్‌ను చిత్ర బృందం నిర్వహించింది. సినిమా బాగోలేదంటూ చేస్తున్న తప్పుడు ప్రచారంపై ఈ సందర్భంగా విజయశాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు.

"అర్జున్ సన్నాఫ్ వైజయంతి' మూవీని ఖూనీ చేద్దామనుకునే వారికి మా హెచ్చరిక. తప్పుడు ప్రచారం చేసే వారు తమ పద్ధతి మార్చుకోవాలి. ఇలాంటివి అస్సలు ఉపేక్షించం. కొంత మంది కావాలనే ఇబ్బందిపెడుతున్నారు. ప్రతీ సినిమా ఆడాలనేది మా కోరిక. బాగున్న సినిమాను బాగా లేదని, బాగా లేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం ఏంటి? చిన్న సినిమా అయినా పెద్ద సినిమా అయినా ఎన్నో ఆశలతో పరిశ్రమలోకి వస్తారు. సినిమా నచ్చకపోతే చూడకండి, నిశ్శబ్దంగా ఉండండి"

"నచ్చలేదని చెప్పి మొత్తం మూవీనే చంపేద్దామని కొన్ని దుష్టశక్తులు ప్రయత్నిస్తున్నాయి. థియేటర్లలో సినిమా చూసి అద్భుతంగా ఉందని ప్రేక్షకులు అంటున్నారు. ప్రజలకు నచ్చిన సినిమాలపై మీకెందుకు అంత పైశాచిక ఆనందం. సినిమాలను మనస్ఫూర్తిగా దీవించడం నేర్చుకోండి. ఎవరైనా మీ మైండ్ వాష్ చేస్తుంటే, వాళ్ల దగ్గరకు వెళ్లి భజన చేసుకోండి. ఇలా చేయటం మాత్రం మంచి పద్ధతి కాదు. మంచి సినిమాలను చంపే హక్కు మీకు లేదు. సినిమాను చంపేస్తే కొన్ని జీవితాలు పోతాయి. మేమంటే 40ఏళ్ల జర్నీ చూశాం. కోట్లు ఖర్చుపెట్టి తీసే సినిమాలను నాశనం చేసేవాళ్లను జీవితంలో క్షమించకూడదు. ఇలాంటి చీప్ పనులు మానుకోండి. ఇండస్ట్రీలో ఉన్న దర్శకులు, నిర్మాతలు బాగుండాలని కోరుకుంటున్నా. రోజు రోజుకీ పాజిటివ్ టాక్ వస్తోంది. ఈ మూవీకి పనిచేసిన చిత్ర బృందానికి శుభాకాంక్షలు చెబుతున్నా." అని విజయశాంతి పేర్కొన్నారు.

# పెళ్లిపై నాకు నమ్మకం లేదు



నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష . అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటి?' అని ప్రశ్నించగా.. "నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదు" అని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు.

త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. "పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదు" అని ఓ సందర్భంలో చెప్పారు.

# రామాయణ 2 కోసం..



కథానాయకుడు యశ్ నిర్మిస్తున్న బహుభాషా చిత్రాల్లో 'టాక్సిక్'తో పాటు 'రామాయణ' ఉన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తుండగా.. రావణుడి పాత్రను యశ్ పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా తొలి భాగం చిత్రీకరణ ముగింపు దశకు చేరుకోగా.. ఇప్పుడు రెండో భాగానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. మే నెలాఖరు నుంచి 'రామాయణ: పార్ట్ 2' చిత్రీకరణ మొదలు కానుందని సమాచారం. ఈ షెడ్యూల్‌లో తొలుత సీత పాత్రకు సంబంధించి అశోక వనం ఎపిసోడ్స్ చిత్రీకరించనున్నారని.. జూన్ నుంచి రణ్‌బీర్‌పై రాముడి పాత్రకు సంబంధించిన సన్నివేశాలు తెరకెక్కిస్తారని తెలిసింది. అలాగే వీళ్లిద్దరిపై రెండు పాటల్ని కూడా చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్ర తొలి భాగం వచ్చే ఏడాది దీపావళికి రానుండగా.. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది.

# డ్రగ్స్ కేసులో మలయాళం నటుడు షైన్ టామ్ చాకో అరెస్ట్



మలయాళం నటుడు షైన్ టామ్ చాకోని కేరళలోని కొచ్చి సిటీ పోలీసులు అరెస్ట్ చేశారు. డ్రగ్స్ తీసుకున్నాడనే ఆరోపణలతో పాటు, మాదకద్రవ్యాల వినియోగం, కుట్ర కింద అతడిపై కేసు నమోదు చేయబడింది. (మాదకద్రవ్యాలు మరియు మానసిక ప్రభావాలను కలిగించే పదార్థాలు) చట్టంలోని 27, 29 సెక్షన్లు అతడిపై విధించబడ్డాయి.

డ్రగ్స్ రైడ్ విషయంలో నేడు షైన్ టామ్ చాకో పోలీసుల ముందు విచారణకు హాజరైన విషయం తెలిసిందే. దాదాపు నాలుగు గంటలపాటు జరిగిన ఈ విచారణలో పోలీసులు అతడినుంచి పలు కీలక ఆధారాలు రాబట్టారు. డ్రగ్స్ తీసుకున్నాడా అనే విషయంకు సంబంధించి.. అతని గోళ్లు, జుట్టు సహా శాంపిళ్లను పరీక్షకు పంపనున్నారు. మరోవైపు టామ్ చాకోకి డ్రగ్స్ సప్లయ్ చేసిన డ్రగ్ డీలర్ సజీర్‌ను తనకు తెలుసని షైన్ విచారణలో అంగీకరించినట్లు సమాచారం. సజీర్‌ను వెతుక్కుంటూ పోలీసులు హెూటల్‌కు చేరుకున్నప్పుడు, షైన్ కిటికీ గుండా దూకి పారిపోయినట్లు ఒప్పుకున్నాడు. అంతేగాకుండా.. షైన్ పారిపోయిన రోజు సజీర్‌తో కలిసి రూ. 20,000ల డ్రగ్స్ లావాదేవీ జరిగినట్లు తెలిసింది. అయితే ఆ రోజు తాను డ్రగ్స్ వాడలేదని షైన్ పోలీసులకు తెలిపాడు. ఈ సమాచారం ఆధారంగా షైన్‌పై డ్రగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. హెూటల్ నుంచి ఎందుకు పారిపోయావంటూ పోలీసులు షైన్‌ని ప్రశ్నించగా.. తనమీద గుండాలు అటాక్ చేస్తున్నారని భయపడి వెనుకనుంచి పారిపోయినట్లు షైన్ తెలిపాడు.

# నటుడు అజిత్‌కు మళ్లీ కారు ప్రమాదం..



తమిళ నటుడు అజిత్ మరోసారి కారు ప్రమాదానికి గురయ్యారు. బెల్జియంలోని సర్క్యూట్ డి స్పా-ఫ్రాంకోర్చాంప్స్ రేస్‌లో ఆయన పాల్గొన్నారు. అయితే, రేస్ సమయంలో నియంత్రణ కోల్పోవడంతో ఆయన నడిపిన కారు ట్రాక్ నుంచి పక్కకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అజిత్ సురక్షితంగా బయటపడ్డారు. కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది.

ఇంతకుముందు కూడా అజిత్ రెండు సార్లు కారు ప్రమాదానికి గురయ్యాడు. అయితే అప్పుడు కూడా అజిత్‌కు ఎలాంటి గాయలు కాకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల గుడ్ బ్యాడ్ అగ్లీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు అజిత్. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదలై రూ.200 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. సిమ్రాన్, త్రిష కృష్ణన్ ఇందులో కథానాయికలుగా నటించారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హీరోయిన్ సమంత



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణంలో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 09 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సామ్‌తో పాటు శుభం చిత్రబృందానికి టీటీడీ ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. సామ్ క్రిస్టియన్ కావడంతో దర్శనంకి ముందు టీటీడీ డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆమె అనంతరం స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్ర పటం అందజేశారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com